బుధవారం 12-6-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 362, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## బాబు కోసం కాన్వాయ్ వెంట మహిళ పరుగులు

వివరాలు 3లో



## ఆవు పాలు పిండుతున్న వ్యక్తి హత్య

వివరాలు 2లో



## ప్రేయసిని పెళ్లి చేసుకున్న ఇంగ్లాండ్ మహిళా క్రికెటర్

వివరాలు 3లో



## బుల్డోజర్‌తో టోల్ బూత్‌ను ధ్వంసం

వివరాలు 3లో

# రెండు దశాబ్దాలకు సొంత ఇల్లే సీఎం కార్యాలయం

- నవీన్ పట్నాయక్ ఇంటి నుంచే కార్యకలాపాలు నిర్వహణ
- ఒడిశాలో కొత్త సీఎంకు లేని అధికార భవనం

**ముందడుగు ఒడిశా:**

ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు బిజెపి సిద్ధమవుతోంది. రాష్ట్ర సీఎం అధికార భవనం కోసం భాజపా అన్వేషణ కొనసాగించాల్సిన పరిస్థితి తలెత్తింది. రెండు దశాబ్దాలకు పైగా ముఖ్యమంత్రిగా కొనసాగిన నవీన్ పట్నాయక్.. తన సొంత ఇంటినుంచే కార్యకలాపాలు సాగించడంతో ఈ సమస్య వచ్చి పడింది. 2000లో జరిగిన ఎన్నికల్లో బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే.. నాడు ప్రభుత్వం కేటాయించిన భవనంలో కాకుండా భువనేశ్వర్‌లోని తన సొంత నివాసం 'నవీన్ నివాస్' నుంచే పని చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. నాటి నుంచి తాజా ఎన్నికల వరకు అక్కడి నుంచే విధులు నిర్వర్తించారు. మిగతా పాలనా విభాగాలు సైతం ఇక్కడినుంచే పని చేశాయి. నవీన్ నివాస్‌ను ఆయన తండ్రి, దివంగత నేత బిజూ పట్నాయక్ నిర్మించారు.

అంతకుముందు ముఖ్యమంత్రులుగా పనిచేసిన హేమానంద బిస్వాల్, జానకీ బల్లభ్ పట్నాయక్‌లు భువనేశ్వర్ క్లబ్ సమీపంలోని ఓ చిన్న భవనం నుంచి కార్యకలాపాలు సాగించారు. 1995లో జేబీ పట్నాయక్ ఎన్నికైన తర్వాత అక్కడినుంచి ఓ రెండంతస్తుల భవనంలోకి మార్చారు. పట్నాయక్ కుటుంబానికి చెందిన అసలైన బంగ్లా (ఆనంద్ భవన్) పూర్వ రాజధాని కటక్‌లో ఉంది.



నవీన్ పట్నాయక్ అక్కడే జన్మించారు. ఆ తర్వాత కొత్త రాజధాని ఏర్పడిన అనంతరం భువనేశ్వర్‌కు మకాం మార్చారు. ఆనంద్ భవన్‌ను ప్రస్తుతం మ్యూజియంగా తీర్చిదిద్దారు. ఒడిశాలో తిరుగులేని నేతగా ఉన్న నవీన్ పట్నాయక్ 24 ఏళ్లకు పైగా రాష్ట్రాన్ని పాలించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా చేతిలో బీజేడీ ఓడిపోయింది. రాష్ట్రంలో తొలిసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు కసరత్తు చేస్తోన్న భాజపా.. జూన్ 12న కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరుకానున్నట్లు సమాచారం. అయితే, కొత్త సీఎం తాత్కాలిక నివాసంగా స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.



# మోడీ తొలి విదేశీ పర్యటన ఇటలీ..?


- జీ7 దేశాల వార్షిక సదస్సుకు హాజరు
- కేంద్రం నుంచి రాని అధికారిక ప్రకటన

**ముందడుగు జాతీయం:**

కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోడీ తొలి విదేశీ పర్యటన ఇటలీ వెళ్లనున్నారు. ఆ దేశంలో జరగబోయే జీ7 దేశాల వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జూన్ 1315 తేదీల్లో జీ7 దేశాల సదస్సు జరగనుంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో తదితర నేతలు దీనికి హాజరుకానున్నారు. ఈ సమావేశం నిమిత్తం జూన్ 13న ప్రధాని మోడీ మిగతా 2లో

# జూన్ 24 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..!

## జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం



**ముందడుగు జాతీయం:**

దేశంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే మిగతా 2లో

# జమ్మూ నుంచి వైష్ణవోదేవికి హెలికాప్టర్ సేవలు

## జూన్ 18వ తేదీ నుంచి ప్రారంభం

**ముందడుగు జాతీయం:**

మాతా వైష్ణవోదేవి క్షేత్రానికి జూన్ 18వ తేదీ నుంచి నేరుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించనున్నట్లు ఎస్ఎంవీడీబీ ప్రకటించింది. భక్తులకు ఉత్తమ సేవలు అందించాలన్న ఉద్దేశంతో డైరెక్టుగా జమ్మూ మిగతా 2లో



## పరీక్షను క్యాన్సిల్ చేయడం అంత సులువు కాదు

- పరీక్షకు ఉన్న గౌరవం, పవితత్ర దెబ్బతింటాయి
- నీట్ ప్రవేశ పరీక్ష రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టు

వివరాలు 2లో

ముందడుగు
బుధవారం, 12-6-2024, హైదరాబాద్

## జూన్ 24 నుంచి పార్లమెంట్
# ప్రత్యేక సమావేశాలు..!
### జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 2425 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

## మోడీ తొలి విదేశీ
# పర్యటన ఇటలీ..?

మొదటిపేజీ తరువాయి

ఇటలీ వెళ్లి.. 14వ తేదీ రాత్రికి తిరిగి స్వదేశానికి రానున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనిపై కేంద్రం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ప్రధాని వెంట కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ తదితర ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం ఇటలీ వెళ్లనున్నట్లు సమాచారం. సదస్సులో భాగంగా పలువురు ప్రపంచ నేతలతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది.

## జమ్మూ నుంచి వైష్ణవోదేవికి హెలికాప్టర్ సేవలు

మొదటిపేజీ తరువాయి

నుంచి భవన్ వరకు హెలికాప్టర్ సర్వీసులను మొదలుపెట్టినట్లు వైష్ణవోదేవి బోర్డు సీఈవో అన్షుల్ గార్గ్ తెలిపారు. హెలికాప్టర్ సర్వీసు ప్యాకేజీ బుక్ చేసుకున్నవాళ్లకు బ్యాటరీ కార్ సేవ, ప్రత్యేక దర్శనం, ప్రసాదం, రోప్‌వే సేవలు కూడా కల్పించనున్నారు. వైష్ణవోదేవి బోర్డు వెబ్‌సైట్ ద్వారా హెలికాప్టర్ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆలయం వద్ద ఉన్న పంచీ హెలిప్యాడ్‌లో ల్యాండైన తర్వాత భక్తులను నేరుగా భవన్‌కు తీసుకెళ్తారు. దర్శనం తర్వాత భైరన్ ఆలయానికి వెళ్లేందుకు కేబుల్ కారు టికెట్‌ను కూడా కల్పిస్తారు. ప్రస్తుతం కాట్రా, సంజిచాట్ నుంచి మాత్రమే వైష్ణవోదేవి ఆలయానికి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. రయిసి జిల్లాలో ఉన్న వైష్ణవోదేవి ఆలయానికి ప్రతి ఏడాది కోటి మంది భక్తులు వరకు వస్తుంటారు.



## మైనర్ బాలికతో శారీరక సంబంధం
# అత్యాచారమే
### ఢిల్లీ కోర్టు

**ముందడుగు ఢిల్లీ:**

మైనర్ బాలికతో శారీరక సంబంధం బాధితురాలి సమ్మతితోనే జరిగినప్పటికీ అది అత్యాచార నేరంగానే పరిగణించాల్సి ఉంటుందని దిల్లీ కోర్టు స్పష్టం చేసింది. 14 ఏళ్ల బాలిక గర్భం ధరించడానికి కారణమైన వ్యక్తిని దోషిగా నిర్ధారిస్తూ అదనపు సెషన్స్ జడ్జి అమిత్ సహ్రావత్ ఈ విషయం తెలిపారు. 2015 జనవరిలో నమోదైన ఈ కేసు విచారణ ముగింపు దశకు వచ్చింది. బాలికకు జన్మించిన బిడ్డకు తండ్రి నిందితుడేనని డీఎన్ఏ పరీక్షల్లో తేలింది.

## ఆవు పాలు పిండుతున్న వ్యక్తి హత్య
### బైకుపై వచ్చి కాల్చిచంపిన దుండగులు

**ముందడుగు బీహార్:**


మనిషి ప్రాణం ఎప్పుడు ఏవిధంగా పోతుందో ఎవరికీ తెలియదు అంటుంటారు. కొన్ని సంఘటనలు జరిగినప్పుడు అది నిజమే అనిపిస్తుంది. తాజాగా బీహార్లో అలాంటి ఘటనే జరిగింది. ఓ వ్యక్తి తన ఇంటి ఆవరణలో ఆవుకు పాలుపిండుతూ హత్యకు గురయ్యాడు. బైకుపై వచ్చిన ఇద్దరు దండగులు ఆయనను కాల్చిచంపి పారిపోయారు. ఈ ఊహించిన పరిణామానికి స్థానికులు షాకయ్యారు. బీహార్ రాజధాని పట్నాలోని దనపూర్ ఏరియాలో ఝులన్ రాయ్ అనే 44 ఏళ్ల వ్యక్తి కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం కూడా అతడు ఇంటి ఆవరణలో తన ఆవుకు పాలు పిండుతున్నాడు. అదే సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైకుమీద వచ్చి




అతడిని కాల్చిచంపారు. దుండగులు ఎవరో తెలియదు. ఎందుకు చంపారో తెలియదు. ఈ హఠాత్పరిణామానికి స్థానికులు ఖంగుతిన్నారు. దుండగులు ఇళ్లలో ఉన్న వాళ్లను కాల్చిచంపుతున్నా రక్షణ కరువైందని ఆందోళనకు దిగారు. ఝులన్ రాయ్ మృతదేహంతో రోడ్డుపై బైఠాయించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రోడ్లపై టైర్లను కాల్చి నిరసన తెలిపారు. దాంతో దనపూర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. స్థానికుల ఆందోళనకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## బాబు కోసం కాన్వాయ్ వెంట
# మహిళ పరుగులు

- కారు ఆపి పలకరించిన చంద్రబాబు
- విజయవాడలో ఆసక్తికర ఘటన



**ముందడుగు విజయవాడ:**

చంద్రబాబును చూసేందుకు అయన కాన్వాయ్ వెంట ఒక మహిళ పరుగులు పెట్టింది. మహిళను చూసిన చంద్రబాబు.. కారు ఆపి ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆమెను కారులో నుంచి చూసిన చంద్రబాబు వెంటనే కాన్వాయ్ ఆపి దగ్గరకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని.. తమరిని చూసేందుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు.
కష్టం ఫలించి.. మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్.. ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా.. చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫొటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా.. ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

# పరీక్షను క్యాన్సిల్ చేయడం అంత సులువు కాదు

**ముందడుగు జాతీయం:**

నీట్ యూజీ 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను క్యాన్సిల్ చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ''ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలి'' అని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ 2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

ముందడుగు
బుధవారం, 12-6-2024, హైదరాబాద్

# ప్రేయసిని పెళ్లి చేసుకున్న ఇంగ్లాండ్ మహిళా క్రికెటర్

## జూన్ 10న లండన్‌లో ఒక్కటైనా జంట

**ముందడుగు జాతీయం:**



ఇంగ్లాండ్ మహిళా క్రికెటర్ డేనియల్ వ్యాట్,తన ప్రేయసి జార్జి హాడ్జ్‌ని వివాహం చేసుకున్నారు. జూన్ 10న లండన్‌లోని చెల్సియా ఓల్డ్ టౌన్ హాల్‌లో వీరి పెళ్లి వేడుక ఘనంగా జరిగింది. ఆ ఫొటోలను వీరిద్దరూ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ తమ వివాహాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆల్‌రౌండర్ డేనియల్ వ్యాట్ గతేడాది ప్రేయసితో తన ఎంగేజ్‌మెంట్ గురించి ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపర్చిన సంగతి తెలిసిందే. వ్యాట్ ప్రియురాలు జార్జి హాడ్జ్.. సీఏఏ బేస్‌కు చెందిన ఓ మహిళా ఫుట్‌బాల్ జట్టుకు హెడ్‌గా ఉన్నారు. లండన్‌లో ఎఫ్ఏ లైసెన్స్‌డ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారు. 2019 నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉండగా.. 2023 మార్చిలో దక్షిణాఫ్రికాలో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. 33 ఏళ్ల వ్యాట్.. ఇంగ్లాండ్ తరఫున ఇప్పటి వరకు 105 వన్డేలు, 151 టీ20 మ్యాచ్‌లు ఆడింది.

ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈమె 2014లో టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి సరదాగా ప్రపోజ్ చేసి అప్పట్లో వార్తల్లో నిలిచింది. ఇలా మహిళా ఆటగాళ్లు ఒకరినొకరు ఇష్టపడి వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2022లో ఇంగ్లాండ్ క్రికెటర్లు కేథరిన్ బ్రంట్, నటాలియా సీవర్ పెళ్లి చేసుకున్నారు. అంతకుముందు న్యూజిలాండ్ మహిళా క్రికెటర్లు అమీ సాటర్‌త్‌వైట్ తహుహు, దక్షిణాఫ్రికా క్రికెటర్లు మరిజేన్ కాప్, డాన్ నీకెర్క్ కూడా దంపతులుగా మారిన సంగతి తెలిసిందే.

# సరదా కోసం 13 ఏళ్ల బాలుడు బాంబు బెదిరింపు

- విమానంలో బాంబు అమర్చినట్లు మెయిల్
- అప్రమత్తమైన ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్

**ముందడుగు ఢిల్లీ:**



13 ఏళ్ల బాలుడు సరదా కోసం టొరంటో విమానానికే బాంబు బెదిరింపు మెయిల్ పంపడం ఇప్పుడు కలకలం సృష్టిస్తోంది. ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే ఎయిర్ కెనడా విమానానికి ఇటీవలే బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. విమానం గత మంగళవారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీ నుంచి టొరంటోకు బయల్దేరేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో విమానంలో బాంబు అమర్చినట్లు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ కార్యాలయానికి రాత్రి 10:50 గంటల సమయంలో ఓ మెయిల్ వచ్చింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమై తనిఖీలు చేయగా.. బెదిరింపు బూటకమని తేలింది. బాంబు బెదిరింపు అనంతరం ప్రోటోకాల్‌ను అనుసరించి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలూ కనిపించలేదు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు తాజాగా గుర్తించారు.

ఈ పని చేసింది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్‌కు చెందిన 13 ఏళ్ల బాలుడని దర్యాప్తులో తేల్చారు. ఆ బాలుడు ఈ మెయిల్ పంపేందుకు ఏకంగా నకిలీ ఐడీని క్రియేట్ చేసినట్లు గుర్తించారు. మెయిల్ చేసిన అనంతరం బాలుడు అకౌంట్‌ను డిలీట్ చేసేసినట్లు అధికారులు తెలిపారు. సదరు బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఈ విషయాలు బయటపడ్డాయి. సరదా కోసమే బెదిరింపు మెయిల్ పంపినట్లు బాలుడు పోలీసులకు చెప్పాడు. ఇటీవలే పలు నగరాల్లోని పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు టీవీలో వార్తలు చూశానని, వాటిని చూసి తనకు ఇలాంటి ఆలోచన వచ్చినట్లుగా పోలీసులకు చెప్పినట్లు అధికారులు తెలిపారు.

# శ్రీలంక భారతీయ పర్యాటకుల కోసం పిక్‌మితో ఫోన్‌పే భాగస్వామ్యం

**ముందడుగు హైదరాబాద్:**

శ్రీలంకలో భారతీయ పర్యాటకులకు నిరంతరాయ యూపీఐ ఆధారిత QR పేమెంట్లకు వీలు కల్పించడం కోసం శ్రీలంకలోని ప్రముఖ రైడ్ హెయిలింగ్ (క్యాబ్ సర్వీసులు) ప్లాట్‌ఫారం పిక్‌మితో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని ఫోన్‌పే నేడు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా బండారా నాయకే అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వారు బయటకు వచ్చిన మరుక్షణం నుండి తమ పిక్‌మి రైడ్లపై క్యాష్‌లెస్ లావాదేవీల సౌకర్యం ద్వారా తమ ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచుకునేందుకు ఒక పెద్ద ముందడుగు పడిందని చెప్పవచ్చు. ఈ భాగస్వామ్యం గురించి ఫోన్‌పేలోని ఇంటర్నేషనల్ పేమెంట్స్ విభాగం సిఈఓ రితేశ్ పాయ్ వ్యాఖ్యానిస్తూ, "పిక్‌మితో మా భాగస్వామ్యం భారతీయ పర్యాటకులకు సౌకర్యవంతమైన, నమ్మకమైన పేమెంట్ సొల్యూషన్లను అందించాలన్న మా సంస్థ నిబద్ధతకు ఉదాహరణగా నిలుస్తోంది. పర్యటన అనేది కొత్త సంస్కృతులను అన్వేషించడం మాత్రమే కాదు. అక్కడి ఆహారం, షాపింగ్ అనేవి కూడా ఆ సాహస యాత్రలో అంతర్గత భాగాలుగా ఉంటాయి. గతంలో కొత్త దేశంలో పేమెంట్లు చేసే మార్గం కనుగొనడం అనేది ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు శ్రీలంక లాంటి అందమైన ద్వీప దేశాన్ని సందర్శించే భారతీయ పర్యాటకులు ఫోన్‌పే సహాయంతో తమ రైడ్లకు యూపీఐ పేమెంట్లను సులభంగా, సురక్షితంగా చేసే సౌకర్యాన్ని ఆస్వాదించవచ్చు." అని అన్నారు.

# బుల్డోజర్‌తో టోల్ బూత్‌ను ధ్వంసం

## టోల్ ఛార్జ్ అడిగినందుకు దాడి

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**



టోల్ ఛార్జ్ పే చేయమని అడిగిన కారణంగా ఓ వ్యక్తి తన బుల్డోజర్‌తో టోల్ బూత్‌ను ధ్వంసం చేశాడు. ఈ ఘటన ఢిల్లీలక్నో జాతీయ రహదారిపై హాపూర్‌లోని టోల్ బూత్ వద్ద మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. టోల్ విషయంలో సిబ్బంది, బుల్డోజర్ డ్రైవర్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన బుల్డోజర్ డ్రైవర్ టోల్ బూత్‌ను ధ్వంసం చేశాడు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బుల్డోజర్ డ్రైవర్ కోసం గాలింపు చేపడుతున్నారు. కాగా గతవారం కూడా ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. హాపూర్‌లో ఓ కారు డ్రైవర్ టోల్ ట్యాక్స్‌ను తప్పించుకునేందుకు ఏకంగా టోల్ సిబ్బందిపైకే దూసుకెళ్లాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఛిజార్సీలోని టోల్ బూత్ వద్ద సీసీటీవీలో రికార్డైంది.

ముందడుగు

బుధవారం, 12-6-2024, హైదరాబాద్

# పీబీపీ వన్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేసిన పీబీ పార్ట్‌నర్స్

pbpartners com
#EK RISHTA BHAROSE KA

**ముందడుగు హైదరాబాద్:**

పాలసీబజార్‌లో పీఓఎస్‌పీ విభాగం పీబీ పార్ట్‌నర్స్, తన PoSP భాగస్వాములను గుర్తించి పురస్కరించేందుకు ఈ రంగంలో మొట్టమొదటిసారిగా పీబీపీ వన్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. పీబీపీ వన్ ప్రోగ్రామ్ అనేది భాగస్వామి ఎంగేజ్‌మెంట్, గుర్తింపుకు పీబీ పార్ట్‌నర్స్ కొనసాగిస్తున్న నిబద్ధతకు ఉదాహరణగా నిలుస్తుంది. ఈ మార్గదర్శక చొరవ ఎల్ఎంసీ కాయిన్స్‌తో అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీమా ఏజెంట్‌లకు పురస్కారాలను అందజేస్తుంది.

పీబీ పార్ట్‌నర్స్ సహవ్యవస్థాపకుడు ధ్రువ్ సారిన్ మాట్లాడుతూ, "పీబీ పార్ట్‌నర్స్‌లో, మేము మా భాగస్వామి అనుభవానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తాము. ఎందుకంటే సంతృప్తి చెందిన భాగస్వామి మాత్రమే వినియోగదారులకు తమ సామర్థ్యం మేరకు ఉత్తమంగా సేవలందించగలరని మేము విశ్వసిస్తున్నాము. పీబీపీ వన్ ప్రోగ్రామ్ ఈ నమ్మకానికి నిదర్శనం. ఈ చొరవ గణనీయమైన రివార్డ్‌లను అందించడమే కాకుండా, దీర్ఘకాలిక సహకార సంస్కృతిని పెంపొందించడం ద్వారా మరియు మా భాగస్వాముల కృషి మరియు అంకితభావాన్ని గుర్తిస్తూ, మా ఏజెంట్ భాగస్వాములకు స్ఫూర్తినిస్తుంది. పరస్పర విజయం ఈ కార్యక్రమం మా భాగస్వాముల ప్రయత్నాలను, నిబద్ధతను గణనీయంగా పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.

# మోటార్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో

HDFC ERGO

**ముందడుగు హైదరాబాద్:**

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ సాధారణ బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, వాట్సాప్ ద్వారా తక్షణ మోటార్ క్లెయిమ్ పరిష్కారాన్ని ప్రారంభించింది. తన డిజిటల్ ఫస్ట్ విధానానికి అనుగుణంగా అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ ప్రత్యేక చొరవ తన వినియోగదారులకు అవాంతరాలు లేని సేవలను అందించేందుకు సాంకేతికతను వినియోగించుకోవడంలో కంపెనీ చూపిస్తున్న నిబద్ధతను చాటి చెబుతోంది.

ఈ వినూత్న కార్యక్రమం గురించి మాట్లాడుతూ, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పార్థనిల్ ఘోష్ మాట్లాడుతూ, "వినియోగదారుని అనుభవాన్ని కేంద్రీకరించిన సంస్థగా, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గోలో మేము హైపర్ పర్సనలైజ్డ్ సేవలను అందించేందుకు సాంకేతికతలను, ఏఐ సేవలను నిరంతరం వినియోగించుకుంటున్నాము. వాట్సాప్ సహకారంతో మా వినియోగదారులకు వేగవంతంగా, అత్యుత్తమమైన సేవలను అందించేందుకు 'మైరా' బాట్‌లు, యాప్‌ను డౌన్‌లోడ్ చేయకుండానే వినియోగదారులు ల్యాప్స్ అయిన తమ పాలసీలను పునరుద్ధరించడానికి అనుమతిస్తుంది.

# రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి వద్దా..?

- ఫీజుల నియంత్రణపై చర్యలేవి
- విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించండి
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ డిమాండ్

**ముందడుగు హైదరాబాద్:**

ఎండాకాలం సెలవులు పూర్తి అయ్యి మళ్లీ బడులు తెరిచే సమయం ఆసన్నమైంది. అలాగే ఉపాధ్యాయుల బదిలీలు కూడా ఉన్నాయి అని ప్రభుత్వం చెబుతున్నది. ఒక పక్క బడి బాట కార్యక్రమం జరుగుతుంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం విద్యాశాఖమంత్రిని నియమించకపోవటం విడ్డూరం. ఒకవైపు ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలు తమ ఇష్టారీతిగా ఫీజులు పెంచుతున్నాయి కానీ వాటిపై చర్యలు లేవు. విద్యాశాఖ చాల ముఖ్యమైంది అలంటి శాఖ కు ఒక ప్రత్యేక మంత్రిని కేటాయిచకపోవటం అనేది చాలా బాధాకరం. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న చాలా సమస్యల మీద దృష్టి సారిస్తున్నారు. వారికి సమయం ఉండదు కాబట్టి వారి వద్ద ఉన్న విద్యాశాఖకు వెంటనే మంత్రిని నియమించాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కోరుతుంది.

విద్యాశాఖ అనేది చాలా పెద్ద శాఖ. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40 యొక్క వేలకు పైగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో 59 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీటికి అదనంగా ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ కాలేజీలను లక్షలాదిమంది విద్యార్థులు ఉన్నారు. ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్యా కళాశాలలు చాలా ఉన్నాయి. ఇంకా ప్రభుత్వ ప్రైవేటు యూనివర్సిటీలు కేవలం ప్రభుత్వ పాఠశాలలోని 1. 05 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. అన్ని శాఖలలో విద్యాశాఖ అనేది అతి ముఖ్యమైన విభాగం కూడా లక్షలాదిమంది విద్యార్థులు ఉద్యోగులతో ముడిపడి ఉన్న ఈ శాఖకు పూర్తిస్థాయి మంత్రిని ఇంకా ప్రభుత్వం నియమించలేదు. ప్రస్తుతం ఆ శాఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉంచుకున్నారు. ఆయనే ఆ శాఖకు సంబంధించిన సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే ఒక పూర్తిస్థాయి మంత్రిని కేటాయించి నిత్యం పర్యవేక్షించవలసిన విద్యాశాఖకు ముఖ్యమంత్రి నియమించకపోవడం విమర్శలకు తావు ఇస్తుంది విద్యా శాఖలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్ట పరచడం మన ఊరు మనబడి కింద మొదటి రెండు దశలోని ప్రభుత్వ పాఠశాలలో పనులు పూర్తి చేయవలసిన అవసరం ఉంది. 317 జీవోకు సంబంధించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల సమస్యలు భాషా పండితుల పోస్టుల అప్రిడేషన్ అంశం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయడం లాంటి సమస్యలకు విద్యాశాఖలో నెలకొని ఉన్నాయి సీఎం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం లాంటి కార్యక్రమాలు విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు వార్షిక పరీక్షలకు సంబంధంఉంటుంది అధికారులలో భయము బాధ్యత కూడా ఉంటుంది.

ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమాలు ఇప్పటికే చేపడుతున్నారు వీటిపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండవలసిన అవసరం ఉంది ఒకవేళ ఈ శాఖకు ప్రత్యేక మంత్రి ఉంటే అధికారులకు కావలసినప్పుడల్లా సమీక్షలు చేసే వీలు ఉంటుంది పైగా అధికారులలో బాధ్యతాయుతంగా నడుచుకునే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వం కట్టెలు చేయవలసిన బాధ్యత ఉంది నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఫీజులు నియంత్రణపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు కార్పొరేట్ కళాశాలలపై ఉక్కు పాదంమోపవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత తీవ్రంగా వెంటాడుతోంది కొన్ని పాఠశాలల్లో తెలుగు ఆంగ్లం రసాయన శాస్త్రం భౌతిక శాస్త్రం గణితశాస్త్రం సబ్జెక్టులు బోధించేందుకు టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు చదువులు ముందుకు సాగడం లేదు.



కొన్నె దేవేందర్,
కార్యదర్శి, యూత్ ఫర్ యాంటీ కరప్షన్

# ఆపరేషన్స్ మరియు లాజిస్టిక్స్‌కు కొత్త చీఫ్‌ను ప్రకటించిన డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్

**ముందడుగు హైదరాబాద్:**

డైమ్లెర్ ట్రక్ ఏజీ పూర్తి యాజమాన్యంలోని డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ సీ ముత్తుమారుతాచలాన్ని తమ అధ్యక్షునిగా, చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ మరియు లాజిస్టిక్స్‌గా ప్రకటించింది. వీరి నియామకం ఆగస్టు 15, 2024 నుంచి జారీలోకి రానుంది. ఏప్రిల్ 2024లో సంస్థ నుంచి వైదొలగిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అన్షుమ్ జైన్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. ముత్తుమారుతాచలం 2009లో డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ తో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. భారీడ్యూటీ ట్రక్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో నిపుణునిగా, ప్రారంభ ప్రాజెక్ట్ దశలో, 2012లో భారత్‌బెంజ్ ఉత్పత్తుల మార్కెట్ ప్రారంభంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఆయన నాయకత్వ స్థానానికి చేరుకున్నారు. భారత్‌బెంజ్ ట్రక్కుల వారంటీ విశ్లేషణ, ఉత్పత్తి విశ్వసనీయతను పర్యవేక్షించే నాణ్యత నిర్వహణ విభాగంలో ఆయన కీలక పాత్రను పోషించారు. డీఐసీవీ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ సత్యకం ఆర్యకి రిపోర్టింగ్ చేసే డీఐసీవీ కోర్ లీడర్‌షిప్ టీమ్‌లో ముత్తుమారుతాచలం సభ్యుడు. ఆయన డీఐసీవీలో ఆపరేషన్స్ & లాజిస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ మరియు ట్రక్ ఆపరేటింగ్ సిస్టమ్ విభాగాలను పర్యవేక్షిస్తారు. అంతరాయం లేని కార్యాచరణ వర్క్‌ఫ్లోలను నిర్ధారించేందుకు, తయారీ ప్రక్రియలను మెరుగుపరచేందుకు, ట్రక్ ఆపరేటింగ్ సిస్టమ్‌ల సామర్థ్యాన్ని మరియు ప్రభావాన్ని కొనసాగించేందుకు ఆయన బాధ్యత వహించనున్నారని తెలిపారు.



ముందడుగు
బుధవారం, 12-6-2024, హైదరాబాద్



# నా కెరీర్‌లో ప్రత్యేకం

కెరీర్ తొలినాళ్లలో తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది పంజాబీ భామ రకుల్‌ప్రీత్‌సింగ్. గత కొంతకాలంగా తెలుగు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో రాణించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కమల్‌హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'భారతీయుడు-2' చిత్రంలో రకుల్‌ప్రీత్‌సింగ్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమని.. కమల్‌హాసన్, శంకర్ వంటి లెజెండ్స్‌తో పనిచేయడం మరచిపోలేని అనుభూతినిచ్చిందని రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఈ సినిమాలో నా పాత్ర రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉంటుంది. ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని గడిపే ఆధునిక మహిళగా నా పాత్ర శక్తివంతంగా సాగుతుంది. ఇప్పటివరకు ఇలాంటి పాత్ర చేయలేదు. సినిమా విడుదల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని చెప్పింది. 'భారతీయుడు-2' చిత్రం జూలై 12న ప్రేక్షకుల ముందుకురానుంది.


# 75వ సినిమా మొదలైంది



రవితేజ 75వ సినిమా షూటింగ్ మంగళవారం పూజాకార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. శ్రీలీల ఇందులో కథానాయిక. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ప్రొడక్షన్ నంబర్ 28'గా మొదలైన ఈ చిత్రం ద్వారా యువరచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ముహూర్తపు సన్నివేశానికి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను భోగవరపు దర్శకత్వం వహించారు.

ఇందులో రవితేజ హాస్యంతో కూడిన మాస్ పాత్రలో కనిపించనున్నారని, వినోదంతో కూడిన పూర్తి మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నదని చిత్రం బృందం వెల్లడించింది. బ్లాక్‌బాస్టర్ 'వాల్తేరు వీరయ్య'కు మాటలు రాసిన తాను, మరో బ్లాక్‌బాస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేశానని, ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'ఎన్బీకే 109'కు మాటలు రాస్తున్నానని, ఇంత తక్కువ సమయంలో రవితేజ సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ రావడం అదృష్టంగా ఫీలవుతున్నానని దర్శకుడు భాను భోగవరపు అన్నారు. వచ్చే సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి.

# తుఫాన్ హెచ్చరిక



అది ఓ అందమైన హిల్ స్టేషన్. అందులో హాయిగా జీవితాన్ని సాగించే ఓ కుర్రాడు. అతని జీవితంలో తుఫాన్ లాంటి ఊహించని విధ్వంసం జరిగింది. ఆ పరిస్థితుల నుంచి ఆ కుర్రాడెలా బయటపడ్డాడు? అనే ప్రశ్నకు సమాధానంగా రూపొందుతోన్న చిత్రం 'తుఫాన్ హెచ్చరిక'. 'When time locks all your doors, destiny brings you the key' అనేది ఉపశీర్షిక. రాఖీ, సుహానా ముద్వారి జంటగా నటిస్తున్నారు. జగదీశ్ కె.కె. దర్శకుడు. డాక్టర్ శ్రీనివాస్ కిషన్ ఆనాపు, డాక్టర్ రజనీకాంత్ ఎస్, సన్నీ బన్సల్ నిర్మాతలు. 'ఇది కేవలం ఒక కథ కాదు. ఒక జీవితం. లంబసింగి, చింతపల్లిలోని మంచుతో కూడుకున్న పచ్చని కొండలు, అద్భుతమైన ప్రకృతి నేపథ్యంలో సాగే కథ ఇది. మంచు సీజన్‌లో కొంత చిత్రీకరణ జరిపాం. సీజనల్ వేరియేషన్స్ రాకుండా, మళ్లీ ఏడాది పొడవునా వేచి వుండి మిగతా సీన్స్ చిత్రీకరించాం. ఆ ఫలితం రేపు వెండితెరపై చూస్తారు.' అని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.నాయుడు, మాటలు: అరుణ్‌వీర్, సమర్పణ: సరయు తలశిల, నిర్మాణం: శ్రీపాద క్రియేషన్స్.